ప్రజాశక్తి

Vol. 2, no. 63

(Mar. 8, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 63

(Mar. 8, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

Regd. No. 4486

4 పేజీలు అణా

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 8–3–47 శనివారం [సంచిక 33

మంత్రివర్గ ప్రతిష్టంభన

ప్రకాశంగారికి కృపలానీ జాబు

న్యూఢిల్లీ, మార్చి 6

మదరాసు మంత్రివర్గ సంక్షోభం గూర్చి కాంగ్రెస్ వర్కింగుకమిటీ చర్చించింది. కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రకాశంగారికి వ్రాసిన జాబుకు, సమాధానం వచ్చే వరకు ఏ నిర్ణయమూ చేయరని తెలుస్తున్నది. రాజీ కుదుర్చుకో గలిగితే సరే, లేకపోతే విశ్వాసరాహిత్య తీర్మానాన్ని త్రోసి పారవేయు వీలులేదని వర్కింగుకమిటీ అభిప్రాయ పడు తున్నదట.

రైతునాయకుని అరెస్టు

మద్రాసు, మార్చి 7

చిత్తూరుజిల్లా రైతునాయకుడు రాటకొండ నరసింహారెడ్డి ఎం. ఎ. గారిని నేడు మద్రాసులో ప్రజారక్షణ చట్టంక్రింద అరెస్టు చేశారు.

రౌలట్ చట్టం వంటిదే ప్రజారక్షణ చట్టం

కామ్రేడ్ పిల్లలమర్రి ఖండన

మద్రాసు ఎసెంబ్లీలో బిల్లుపై చర్చ

మద్రాసు, మార్చి, 6

నిబంధన తర్వాత నిబంధన నెత్తుకొని ప్రజా రక్షణ బిల్లును మద్రాసు అసెంబ్లీలో చర్చించారు.

ప్రెస్‌సెన్సార్‌షిప్ పోవాలి

పుస్తకాలు, పత్రికలు మొదలగు వాని ప్రచురణలపై సెన్సార్‌షిప్‌ను పెట్టే 9 వ నిబంధనను పూర్తిగా రద్దుచేయాలని కామ్రేడ్ పిల్లలమర్రి సవరణ తెచ్చారు. బలపరచే వారు లేరని ఆ సవరణ తోసివేయబడింది.

ఆస్తుల స్వాధీనం నిబంధన

ప్రజాక్షేమానికి అవసరమనితోస్తే ఆస్తులను స్వాధీనం చేసుకొనడానికై ప్రభుత్వానికి అధికారమిచ్చే 10 వ క్లాజును తొలగించాలని కామ్రేడ్ పిల్లలమర్రి సవరణ తెచ్చారు.

దానిని బలపరచేవారు లేకపోయారు.

స్వాధీనం చేసుకొన్న ఆస్తులకు "తగినంత ప్రతిఫలం ఇవ్వాల"ని మహబూబ్ అలీబేగ్ సవరణ తెచ్చారు. కాని అదికూడా వోడిపోయింది.

ఆస్తుల కాపలాకుగాని, శాంతి భద్రతల రక్షణకుగాని ఎవ్వరినైనా సహాయంకోసం బలవంతం పెట్టేటందుకై ఏ ఆఫీసరుకైనా ప్రభుత్వం అధికారం ఇవ్వవచ్చుననే 11 వ క్లాజు మనుష్యుల స్వేచ్ఛను అరికడుతుందనీ దానిని తొలగించాలనీ కామ్రేడ్ పిల్లలమర్రి సవరణప్రతిపాదించారు. బలపరచేవారులేక పోయారని దానిని త్రోసివేశారు.

ఆఫీసరు వ్యక్తులసహాయాన్ని నోటి మాటతో గాక వ్రాతమూలకంగా రిక్విజిట్ చేయాలని అలీబేగ్ సవరణ తెచ్చారు.

మహమ్మద్ ఇస్మాయిల్ బలపరిచారు. ప్రధాని దానిని వ్యతిరేకించారు. అదితోసి వేయబడింది.

రెండవరోజు చర్చ

ఆనాటికి అసెంబ్లీ చర్చలు వాయిదా పడినాయి. మరల 6 వ తేదీన అసెంబ్లీలో ప్రజారక్షణ బిల్లు మిగతా నిబంధనలు చర్చకు తెచ్చారు. 12 మొదలు 19 వరకు నిబంధనలు 5 నిముషాలలో అంగీకరించబడినాయి.

ఇళ్లు, ఆఫీసులు మొదలగునవి సోదాలు చేసేటందుకై ఏ ఆఫీసరుకైనా అధికారం ఇచ్చే 12 వ క్లాజు రద్దుచేయాలని కామ్రేడ్ పిల్లలమర్రి సవరణను నిరాకరించారు.

వారంటు లేకుండా అరెస్టు చేసేటందుకు అధికారం ఇచ్చే 13 వ క్లాజునుకూడా రద్దు చేయాలనే కామ్రేడ్ పిల్లలమర్రి సవరణ బలపరచేవారు లేరని త్రోసివేయబడింది.

అదేవిధంగా 14 మొదలు 19 వరకూ క్లాజులూ చర్చ లేకుండానే అంగీకరించ బడినాయి.

ఆర్డినెన్సును రద్దుచేసే 19 వ క్లాజులో ఒక ఉపనిబంధనకు (ఆర్డినెన్సు క్రింద జరిగిన చర్యలను చట్టంక్రింద జరిగినట్లుగానే భావించాలని తెలుపుతూంది) రద్దు చేయాలని కామ్రేడ్ పిల్లలమర్రి తెచ్చిన సవరణను బలపరచేవారు లేరని త్రోసివేశారు.

తర్వాత బిల్లుయొక్క పీఠిక కూడా ఆమోదించబడింది.

లీగ్ సభ్యుల దృక్పథం

మహబూబ్ అలీబేగ్ ఈ బిల్లు చట్టం పుస్తకంలో వుండవల్సినదికాదనీ, దీనికిముస్లిం లీగ్ సభ్యులు ఏ మాత్రమూ అంగీకరించరనీ చెప్పారు. అత్యవసర పరిస్థితులలో ఈపని చేయవలసి వచ్చిందనే ప్రధాని వాక్యాన్ని అంగీకరించలేమన్నారు. తమ వ్యతిరేకత కమ్యూనిస్టుల వ్యతిరేకత ఒకే మాదిరిది కాదన్నారు. అందుచేతనే 2 వ నిబంధనను తొలగించడానికి తాము ఒప్పుకోలేదన్నారు. (డిటైన్ చేయగల అధికారం ఇచ్చే నిబంధన) ప్రభుత్వానికి అటువంటి అధికారాలు వుండాలన్నారు.

ఒకప్పుడుస్వాతంత్ర్యం, హక్కులకోసం పోరాడినవారే నేడు వాటిని భంగపరచడానికి తయారయ్యారని మజీద్ ఖండించారు.

రౌలట్ చట్టం వంటిదే బిల్లు

కామ్రేడ్ పిల్లలమర్రి ఈవిధంగా ఉపన్యసించారు:

"సమాజానికి నష్టం కలిగిస్తూన్నది కమ్యూనిస్టులు కారు. ధనవంతులే దీనికంతకూ కారణం. రైతుల, కార్మికుల కోర్కెలను అంగీకరిస్తూ శాసనాలు జరిగితే తప్ప దేశంలో వస్తూన్న సంక్షోభాన్ని ప్రభుత్వం నిలపలేదు. ప్రభుత్వం చేస్తూన్న ఈ బిల్లుకు రౌలట్ చట్టానికి ఏమీ తేడాలేదు."

తర్వాత చర్చలకు ప్రధాని సమాధానం ఇస్తూ ఏడాదిలో కమ్యూనిస్టు ప్రమాదం రద్దు చేస్తానని ప్రగల్భం పలికారు.

"ఇటువంటి చట్టం చేయదగింది కాదని మేమే చెప్పాము. కాని మరో మార్గం లేకపోయింది. కమ్యూనిస్టుల సంఖ్య ఏమంత ఎక్కువలేదు. కాని అమాయిక ప్రజలను రెచ్చగొట్టడానికి వారు చాలు. కమ్యూనిస్టులు ఏమీ చెయ్యకపోతే ఈ చట్టం వారి నేమీ చేయదు. రౌలట్ చట్టాన్ని గురించి ఎవరో తడవారు. ఆ చట్టంక్రిందవచ్చే నేరం చేయకపోవడంచేతనే రౌలట్ చట్టం ఆఖరుకు నిర్జీవం అయిపోయింది. అలాగే ఇదీఅయిపోతుంది, ఏమీ ఎరగని కమ్యూనిస్టులు అంతర్ధానం కావడంచేతనే ఈ బిల్లు అవసరం అయింది.

"కొందరు వాదులు లీగ్ కమ్యూనిస్టులతో ఏకీభవించరని చెప్పారు. సంతోషం. ప్రజలూ, ప్రజానాయకులు మాకు సహాయపడకుంటే పరిస్థితులు చేయిమించి వుండేవి. సంఘసంఘం నియామకంవలన అసలు బిల్లు స్వభావమే మారిపోయింది. ప్రతి నిబంధన విషయంలోనూ ప్రభుత్వం ఎంత పక్షపాత రహితంగా వ్యవహరించిందో అందరూ చూడనే చూశారు.

"నిశ్శంకమైన మనస్సుతో మేమీ బిల్లును బలపరుస్తున్నాం. పరిస్థితులను, బాధ్యతలను ఎరిగి తోడ్పడిన సభ్యులకు నా వందనాలు. ఏడాదిలో కమ్యూనిస్టు ప్రమాదం రద్దుచేస్తాం"

ప్రజారక్షణ బిల్లుచర్చ

వివిధ పార్టీల దృక్పథం

(మా విలేఖరి)

మద్రాసు, మార్చి 6

బిల్లుమీద చర్చ నిన్న సమావేశంతో ముగిసింది. ఆ క్రిందటిరోజు ధోరణిలోనే ముగింపు చర్చకూడ జరిగింది. మిగిలిన క్లాజులన్నీ 5 నిముషాల్లో ప్యాసుచేశారు. ప్రజాస్వామికానికి వ్యతిరేకమని బిల్లును ప్రథమంలో ఖండించిన శాసనసభ్యులంతా యథాప్రకారంగా మౌనం వహించారు.

కమ్యూనిస్టుప్రతినిధి వెంకటేశ్వర్లుబిల్లును వెంటనే రౌలట్ చట్టంతో పోల్చి తీవ్రంగా ఖండించాడు. ఆయన సవరణలన్నీ వీగిపోక తప్పలేదు.

ప్రకాశంగారిని సమర్థించడానికి ప్రజా వుద్యమాలన్నిటికి బద్ధ విరోధులయిన కాశేశ్వరరావు వంటి కాంగ్రెసుశాసన సభ్యులు ముందుకువచ్చి ముగింపు చర్చలో పాల్గొన్నారు. వారిలో అగ్రగణ్యులు: టీతోట యజమానులకు దీర్ఘకాలంనుంచి ప్రతినిధిగా వున్న మునిస్వామిపిళ్ళె, చిత్తూరు భూస్వామి ప్లీడరు అయిన నగదాదారి, మలబారు కాశేశ్వరరావు అయిన గోవిందమీనన్, తంజావూరు మిరాశీదారీ మిత్రుడు వేదరత్నం పిళ్ళె, రంగాగారి తోడిసంఘంగా ప్రఖ్యాతి గాంచిన దక్షిణ ఇండియా రైతుల ఫెడరేషన్ కిసాన్ కాంగ్రెసు నాయకుడై రైతు వుద్యమాన్ని వ్యతిరేకిస్తూవచ్చిన స్వామినాధన్‌గార్లు.

ప్రకాశంగారి మొండిసమర్థన

చర్చ ముగింపు ఉపన్యాసంలో మొండి ఆవేశంతో బిల్లునుసమర్థించారు ప్రకాశంగారు రాక్షస చట్టమైన రౌలట్ చట్టం ఊరు పేరు లేకుండా జీవరహితమైపోయినప్పటికీ, అది ప్యాసయిన తర్వాత మాత్రం దేశంలోనే నేరాలు జరగలేదంటూ ఉపన్యసించినప్పుడు, ఆరే బాబా! దయ్యార్ను మించిపోతున్నాడే కాంగ్రెసు ప్రధాని అనిపించింది. రాజకీయంగా మన ప్రధాని ఎంతో హీన

(మిగతా 3 వ పేజీలో)

'విప్లవాన్ని ఆపేందుకే రాయబారాలు నడిపాము'

పార్లమెంటు చర్చలో అలెగ్జాండర్

సంస్థానాలను రద్దుచేయాలని హచ్చిన్‌సన్

కన్సర్వేటివ్ చర్చిల్ విషవాక్కులు

లండన్, మార్చి 6

కామన్సుసభలో ఈరోజుకూడ భారత సమస్యపై చర్చసాగింది. కన్సర్వేటివ్‌ల పక్షంగా చర్చిల్ మాట్లాడాడు. భారత సమస్యను మిత్రరాజ్యసమితికి అప్పగించాలంటూ కాంగ్రెసు నాయకులను, ముఖ్యంగా పండితనెహ్రూను తీవ్రంగా ఆక్షేపించాడు అలెగ్జాండర్ భారత దేశంలో విప్లవజ్వాలలను ఆపడానికే రాజీపడవలసి వచ్చిందన్నాడు.

ఆఖరుకు కన్సర్వేటివ్‌ల సవరణపై వోటుతీసుకోగా ప్రతికూలంగా337వోట్లు, అనుకూలంగా 185 వోట్లు వచ్చాయి. సవరణ ఓడిపోయింది.

లేబర్ ప్రభుత్వం తెచ్చిన తీర్మానం (అట్లీప్రకటనను సభవారు ఆమోదిస్తున్నారుఅన్నది) ఆమోదింపబడలేదు. ఈ తీర్మానంపై వోటుతీసుకోవలసిన అవసరం లేకపోయింది.

బ్రిటిష్ సేనలను ఉంచరాదు

నిన్నటిచర్చలో లేబర్ సభ్యుడు హచ్చిన్‌సన్ ఇలా అన్నాడు:

"భారత ప్రజల వాంఛితాలకు వ్యతిరేకంగా, బ్రిటిష్ సేనలద్వారా ఇండియాపై బ్రిటన్ తన ఇష్టానిష్టాలను రుద్దితే ఇంగ్లీషు ప్రజలు సహించరు.

"ఎంత త్వరగా సాధ్యమైతే అంత త్వరగా బ్రిటన్ ఇండియా నుండి వెళ్ళిపోవాలి. లేకపోతే పాలస్తీనాలో నేడున్న పరిస్థితి కంటె అధ్వాన్నమయిన స్థితిని బ్రిటన్ ఎదుర్కోవలసివుంటుంది. ముస్లింలీగు ఆఖరుకు బ్రిటిష్ సామ్రాజ్యవాదులమీదనే ఆధారపడుతుంది. కాబట్టి ప్రభుత్వం సరైన విధానం అవలంబిస్తే అంతఃకలహాలేవీరావు.

సంస్థానాలు ఉండరాదు

"సంస్థానాలకు చారిత్రకంగా ఏ హక్కూ లేదు. ఇంగ్లాండులోని చాలభూభాగాలను పూర్వం నార్మన్ భూస్వాములు పాలించినట్టే వీరిప్పుడు పాలిస్తున్నారు. భారతసంస్థానాధిపతులతో బ్రిటిష్ ప్రభుత్వం ప్రత్యేకం ఏమీ సంధి చేసుకోరాదు అలా చేసినట్టయితే భారతదేశాన్ని 300 ముక్కలుగా విభజించడమే అవుతుంది."

తర్వాత లేబర్ సభ్యుడు రెజినాల్డు సోరెన్సన్ మాట్లాడుతూ ఇండియాకు స్వతంత్రం ఇవ్వాలన్న సమస్య చర్చనీయాంశం మాత్రమే కాదనీ, అది వెంటనే ఆచరణలో పెట్టవలసిన విషయమనీ అన్నాడు. "యుద్ధం ముగిసింతర్వాత భారతదేశం అగ్నిపర్వతంలా పొగలు గ్రక్కుతున్నది" అన్నాడు.

చర్చిల్ ప్రసంగం

కరుడుగట్టిన కన్సర్వేటివ్ చర్చిల్ ప్రభుత్వవిధానాన్ని ప్రతిఘటిస్తూ ఉపన్యసించాడు. ముఖ్యంగా వెనుకటి చరిత్రవంతా చెప్పి, 1942 క్రిప్సు ప్రతిపాదనలకే తాము బద్ధులమన్నాడు అందులో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా రాజ్యాంగశాసనం తయారు చేస్తేనే స్వపరిపాలనం ఇస్తామన్నామని, ఇప్పుడు అట్లీచేసిన ప్రకటన ఆ విధానం నుండి తొలగిపోయిందని ఘాటుగా విమర్శించాడు. తన సామ్రాజ్యవాదాశయాలకు ముసుగుగా మైనారిటీల రక్షణ అంటూ హడావిడి చేశాడు. 1942 లో ఈఅట్లీయే కాంగ్రెస్‌నాయకుల అరెస్టులకు ఉత్తర్వులిచ్చాడని, ఆ విధానాన్ని తాము అందరూ కలిసి అంగీకరించామన్నాడు. ఇప్పటి అట్లీ ప్రకటనను ఆమోదించనని ఇంకా ఇలా అన్నాడు:

రాజ్యాంగసభ ఏర్పాటుతప్పు

"ఇప్పుడు అట్లీ ప్రకటన క్రిప్సు ప్రతిపాదనల్లోని విధానాన్ని అతిక్రమించింది.

(1) భారతీయులకు వదలిపెట్టకుండా ఒక రాజ్యాంగశాసనాన్ని తయారుచేసి ఇండియాకు అనువర్తింపజేయాలని చూడడం.

(2) రాజ్యాంగసభను పిలవడం. ఈ సభకు వోటింగు హక్కు చాల పరిమితమైనది. ఇలాంటి సభకు భారత ప్రజల భవిష్యత్తు నిర్ణయించే హక్కు లేదు.

(3) అతి శక్తువంతులైనవారిని బర్తరఫ్ చేసి, పండిత నెహ్రూకు కేంద్ర ప్రభుత్వాన్ని అప్పగించారు. నెహ్రూ ప్రభుత్వం పూర్తిగా వినాశకరమైనది. ఇందుతో అప్పటికే దుర్బలమైన ప్రభుత్వ యంత్రం ఇంకా అధ్వాన్నస్థితికి వచ్చింది.

చర్చిల్ శ్రీరంగనీతులు

నెహ్రూపై దూషణలు

"ప్రధానమైన మతాలు రెండూ కొట్టుకుంటూ 30 లేక 40 వేలమంది ఖూనీ అయ్యారు. లంచగొండితనం మితిమీరుతున్నది. ఇలాంటప్పుడు భారదేశానికి స్వతంత్రమివ్వాలనడమా? నెహ్రూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింతర్వాత, ఉన్నస్వతంత్రంపరిమితమైపోయింది. [illegible] విజం పెరిగిపోతున్నది. కమ్యూనిస్టు [illegible]పైన కార్యాలయాలపైన దాడులు [illegible] అణచివేయవలసి వస్తున్నది. ఇలాంటి [illegible] మన బ్రిటిష్ రాష్ట్రాలలో చేయము. ఇండియాలో మా చేయలేదు. సవర్ణ హిందూ [illegible]డైన నెహ్రూకు అధికారమివ్వడం [illegible] తప్పు. ఆయన భారత బ్రిటిష్ [illegible] బద్ధశత్రువు"

తర్వాత వేవెల్‌ను బర్తరఫ్ చేసినందుకు కారణం చెప్పాలని అన్నాడు. 14 నెలల్లో మౌంట్ బాటన్ చేయగలిగిం దేమున్నదని సవాలుచేశాడు. వెయ్యేళ్ళుగా వచ్చిన హిందూ ముస్లింకక్షలు 14 నెలల్లో పోవని తన చరిత్ర జ్ఞానకూపతను వెల్లడించాడు. ఈ కొన్నాళ్ళలో వారింకా అల్లరి ప్రారంభిస్తారని, నెరువడ జూస్తారని అన్నారు. అంతర్యుద్ధం తప్పదని రెచ్చగొట్టజూచాడు.

యుద్ధంలో కాంగ్రెస్‌లీగు సాయపడకపోయినా వివరీతంగా భారతప్రజ సాయం చేసింది గనుక, ఈ పార్టీలకు ప్రజాబలం లేదంటూ ఒక మాటలో కొట్టిపారవేశాడు. పాలస్తీనాలో అధికారం అప్పగింతకు తేదీని నిర్ణయించాలని, ఇండియా సమస్యను మిత్రరాజ్యసమితికి అప్పగించాలని అంటూ, అట్లీ ఈ రెండిటిని తల్లకిందులు చేశాడన్నాడు. బ్రిటిష్ సామ్రాజ్యవైభవమంతా మాయమవుతుందని చర్చిల్ వాపోయాడు.

అలెగ్జాండర్ ప్రసంగం

రక్షణశాఖామంత్రి, బ్రిటిష్ దాయాదారవర్గ సభ్యుడూ అయిన ఎ. వి. అలెగ్జాండర్ ఇలా ఉపన్యసించాడు:

"చర్చిల్ చక్కనిభాషలో సహజ వాగ్ధోరణిలో ఉపన్యసించాడు.

"ఇది రికార్డులలో నిలిచిపోతుంది. కాని యీ ఉపన్యాసమే రెండు పక్షాల ఐక్యతకు విఘ్నకారమైందని చరిత్ర నిర్ణయం చేయవచ్చు.

"మైనారిటీలను మేము త్రోసివుచ్చలేదు. భారతీయులు తయారుచేసే రాజ్యాంగచట్టంలో మైనారిటీలకు రక్షణలుండాలనే మేము చెబుతున్నాము. మొన్నటి భారత రాజ్యాంగసభ తీర్మానంలోకూడ మైనారిటీలకు రక్షణలు కల్పించబడినవి. రాజ్యాంగసభ మీటింగు హక్కు పరిమితమైనదే. కాని అది 1935 చట్టంలోఉన్న ఓటింగుహక్కే. ఆహక్కును పరిమితంగా ప్రకటించినది కన్సర్వేటివ్ ప్రభుత్వమే.

"తాత్కాలిక ప్రభుత్వ స్థాపన తప్పని చర్చిల్ అన్నాడు. 1945 నవంబర్, డిసెంబర్ల లోని విషమ పరిస్థితిని మేము ఎదుర్కోవలసివచ్చింది. ఆ రోజుల్లో భారత దేశంలోని ఉద్యోగులు విజస్థితిలో అగ్నిపర్వతంపై కూర్చుని ఉన్నారు. యుద్ధానంతరం ఏర్పడిన పరిస్థితి పరిణామంగా మహా "విప్లవ"జ్వాలలు ఏ నిమిషమైనా చెలరేగేటట్టు కన్పించాయి.

(మిగతా 4 వ పేజీలో)

ప్రజాశక్తి
1947 మార్చి 8 : శనివారం

వర్ ఖిజర్ రాజీనామా

అట్లీ ప్రకటనలోని అంతరార్థం

పంజాబు ప్రధాని వర్ ఖిజర్ హయత్ ఖాన్ మిశ్రమ మంత్రివర్గ రాజీనామాను గవర్నరుకు అందజేసారు. ఈ విషయంలో తన తోటి హిందూ-సిక్కుల మంత్రులతో ముందుగా సంప్రదించవన్నా లేదు. బ్రిటిషు ...

అర్థంలేని ఆరోపణలు – కుంటిసాకులు

డిటెన్యూల ఛార్జిషీటుల్లో ప్రభుత్వం చూపిన కారణాలు

మద్రాసు ప్రభుత్వం శాంతి-భద్రతలను కాపాడటానికి అనే సాకుతో, జారీచేసిన దారుణమైన ఆర్డినెన్సు క్రింద ఇప్పటికి కార్మిక, రైతు, కమ్యూనిస్టునాయకులు 184 మంది వెల్లూరు జైలులో డిటెయిన్ చేయబడ్డారు. ఇంకా అనేకమందికోసం పోలీసులు రాష్ట్రమంతటా గాలించుతున్నారు.

ఇరవది ప్రభుత్వం డిటెన్యూలకు ...

మా ప్రత్యేక విలేఖరి

తెలంగాణ ప్రదర్శనం చేసిన 'గోదాక్' పనావాడు చేయడానికి బాధ్యుడియనే. అపుడు వీరు విశాలపట్టణ విద్యార్థి ఫెడరేషనుకు కార్యదర్శికూడ. ఒరిస్సాలో సంచారం చేశారు. బయట వుంటే పబ్లిక్ సేఫ్టీకి ప్రమాదకరమని యెంచి 1941 లో డిటెయిన్ చేయ ...

కార్మికులకు జీతాలు పెంచాలని, తదితర సౌకర్యాలు కలుగ జేయాలని ప్రచారంచేశారు. ఆ కోర్కెలను తీర్చకపోతే బ్రిటిషు పెట్టుబడి దారులైన మిల్లు యజమానులతో సమ్మె పోరాటాలు జరుపుతున్న కార్మికులకు నాయకత్వం వహించి నడిపారు. ఇది ఘోరమైన నేర మెలా అయింది?

అల్యూమినం కార్మికులు, ప్రైంటర్లు, ...

కామ్రేడ్ వల్లభరావుపై ఆరోపణలు

కామ్రేడ్ చిందన్

ఇతరులపై సాకులు

నేరం ఏమిటి?

... సకల్తి సంపాదకవర్గంలో పనిచేస్తున్న కామ్రేడ్ యస్. రామకృష్ణను డిటెయిన్ చేయడానికి చెప్పిన మహాకారణాలు:

"గత తొమ్మిదేళ్ళనుంది కమ్యూనిస్టుపార్టీ అక్రమైనదిగా ఉంది పార్టీ ఆశయాలను అమలు జరుపడంలో శ్రద్ధ చూపుతున్నారు" కాబట్టి శాంతి భద్రతల దృష్టిలో డిటెయిన్ చేయడం మంచిదట.

పార్టీ అక్రమైంగా ఉండటం పార్టీ ఆశయాలలో శ్రద్ధచూపడం ప్రభుత్వ దృష్టిలో నేరమన్నమాట. ... మద్రాసు రాష్ట్రంలో కమ్యూనిస్టు ... యెడల శ్రద్ధచూపుటే నేరమయింది. ఎంత ఘోరం!

రోకటిపోట

డిటెన్యూల జాబులు

ఉత్తర విశాఖలో అరెస్టులు

సోంపేట, మార్చి 4

సోంపేట తాలూకా రైతుసంఘ కార్యకర్తలు తెండాళం గవరయ్య, బెండాళం కృష్ణమూర్తి, బొడ్డె కోటయ్య, మాదిని రామన్నగార్లను మండపల్లి గ్రూపు పంజరం చెరువు కంట్రాక్టు పని చేస్తుండగా పోలీసు వచ్చి 107 సెక్షన్ క్రింద అరెస్టు చేసినట్లు తెలుస్తున్నది. ఈ నలుగురే కాక మరో 10 మంది రైతుసంఘ కార్యకర్తలనుకూడా ఖురదలోట్ల అరెస్టుచేసినట్లు తెలుస్తోంది. వీరంతా ఉత్తర విశాఖజిల్లాలో మందసా వగైరా ఎస్టేటు రైతుల కష్టనివారణకు పని చేస్తున్నారు.

అగ్రహారం రైతుల యిబ్బందులు

రైతుల పట్ల డిమాన్ స్ట్రేటరు అశ్రద్ధ

బందరు విద్యార్థులపై ప్రిన్సిపాల్ కక్ష

225 మంది విద్యార్థుల డిటెన్షన్

బందరు, మార్చి 6

బందరు హిందూకాలేజీ రెండవ సంవత్సరపు విద్యార్థులను 100 మందిని పూర్తిగాను, 125 మందిని భాగములలోను సమ్మెలో పాల్గొన్నారని ప్రిన్సిపాల్ డిటెయిన్ చేశారు. ...

విద్యార్థిసంఘ కార్యకర్తల ప్రకటన

పాణ్యం స్టోర్సులో బియ్యంకొరత

పాణ్యం, మార్చి 4

రేషన్‌కార్డుల అక్రమ పంపకం

అగ్గిపెట్టెల దొంగవ్యాపారం

తూర్పు గోదావరిజిల్లా యువజన మహాసభ

మార్చి 14, 15, 16 తేదీలలో

పుగాకు కార్మికుల ప్రతినిధుల సమావేశం

ఆర్గనైజింగు కమిటీ నిర్మాణం

గుంటూరు, మార్చి 4

పొగాకు పరిశ్రమలో పనిచేసే 60 వేలమంది కార్మికుల ప్రతినిధుల సమావేశం ఈనెల 2వ తేదీ గుంటూరులో జరిగింది.

సభకు చీరాల పొగాకు కార్మికుల నాయకుడు కామ్రేడ్ పి. యల్. నారాయణ అధ్యక్షత వహించారు. సమావేశానికి గుంటూరు, తాడికొండ, ఒంగోలు, చిలకలూరిపేట, చీరాల, పర్చూరు, రాజమండ్రి, అవనిగడ్డ, మంగళగిరి మొదలైన ప్రాంతాలనుండి 40 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

వివిధ ప్రాంతాలనుండి విచ్చేసిన ప్రతినిధుల ఆయా ప్రాంతాలలో పుగాకు కార్మి ...

అమృతతైలం నెం 1

యస్. ఐ. రైల్వే లేబర్ యూనియన్ని గుర్తించాలి

జోహర్లు

(మొదటి పేజీ తరువాయి)

ప్రజాతంత్ర ఆర్థికవ్యవస్థ శాంతిదాయకం కాదట

వర్తకులకు సర్వాధికారం ఉండాలని ట్రూమన్

వెక్సాస్, మార్చి 6

అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ మెక్సికో సందర్శనం చేస్తూ, ఇక్కడి బేలర్ విశ్వవిద్యాలయంలో ఈవేళ ఉపన్యసించాడు. ప్రస్తుత అంతర్జాతీయ ఆర్థికపరిస్థితుల్లో అమెరికా అనుసరించవలసిన విధానాన్ని వర్ణించాడు.

"ఆర్థికంగా ఈనాడు అమెరికా సాటిలేని ఉంది. ప్రపంచంలో ఆర్థికభద్రతో, సమృద్ధియో నిర్ణయించగల శక్తి కు ఉంది. ఆర్థికసంక్షోభం వస్తే యన్ను ఉండదు" అని ఒక వెర రాడు.

అంటూనే, ఈనాడు యూరప్‌లో సామ్యవాదిక దేశాలు పరిశ్రమలను ం చేస్తూ, నిర్మించుకుంటున్న ప్రజా ఆర్థికవ్యవస్థను గురించి తన కంగా బయట పెట్టాడు.

"వ్యాపార విషయాల్లో నిర్ణయాధికారం ప్రభుత్వాలకు కాకుండా వర్తకులకు ఉన్న ప్పుడే స్వేచ్ఛావ్యాపారానికి అవకాశం ఉంటుంది.

"అమ్మకం, కొనుగోలుపైనకూడా ప్రభుత్వాధికారం ఉంటే స్వేచ్ఛా వ్యాపారం సాగదు. అమెరికా తన ఆర్థికబలాన్ని సరిగా ఉపయోగించకపోతే ప్రపంచంలో ఎన్నో దేశాల్లో వర్తకవిషయాలపై ప్రభుత్వాధికారం ఏర్పడే సూచనలు కనబడు తున్నాయి.

"ఇలాంటి పరిస్థితి ఏర్పడితే అమెరికా కూడా ఏయేదేశాలకు సరుకులు పంపవచ్చు, ఏయేదేశాల నుంచి కొనవచ్చు అనే విషయాల్లో నిర్బంధాలు ప్రయోగించవలసి వస్తుంది. అలా చేయకుండా ఉండడంకోసం ఇంతవరకు ప్రయత్నించాం. అది శాంతికి మార్గముకాదు" అని ట్రూమన్ అన్నాడు.

ప్రజాసంక్షేమం తీర్చడమే ప్రధానంగా పెట్టుకొని పరిశ్రమలను వ్యాపారాన్ని నడిపే పద్ధతి శాంతిప్రదంకాదట. దేశంలోను, విదేశాల్లోనూ ప్రజ లెన్నిపాట్లు పడుతున్నా లెక్కచేయక, తమఆర్థికలాభాలే ముఖ్యంగా పరిగణించి ప్రవర్తించడానికి వర్తకులకు సంపూర్ణ స్వేచ్ఛనివ్వడం ప్రపంచానికి శ్రేయస్కరమట. అదే 'అమెరికా పద్ధతి' అని ట్రూమన్ తేల్చాడు.

"పత్రిక విషయాల్లో అన్నిదేశాలూ స్వతంత్రంగా ప్రవర్తిస్తే, ఇతర విషయాల్లోకూడా తగాదాలు తొలగిపోగలవ"న్నాడు. మంకాలం దూరంలో వర్తకంపై ఏర్పడ్డాల అన్ని ఆటంకాలు తొలగించి స్వేచ్ఛా వ్యాపారానికి అవకాశం ఇవ్వాలని ప్రపంచానికంతటికీ ఒక హితోపదేశం చేశాడు.

ట్రూటికి పెరుగుతున్నాయి "ఈ పరిస్థితుల్లో కొమింటాంగు ప్రభుత్వం ఈ సంవత్సరాంతం వరకైనా యుద్ధం కొనసాగించగలదు అని చెప్పలేము" అని పరిస్థితులు బాగా తెలిసిన ఒక విదేశీయ ప్రముఖుడు అన్నాడు.

"అందువల్లనే కొమింటాంగు ప్రభుత్వం సాధ్యమైనంత త్వరలో యుద్ధ విరమణం చేసుకోవాలని తహతహ లాడుతూంది. చంగ్-కై షేక్ ప్రభుత్వానికి అమెరికా ఇంకా ఆర్థిక సహాయం చేయవచ్చును" అనికూడా ఇతడన్నాడు.

పోలెండు పునర్నిర్మాణానికి రష్యా సహకారం

లండన్ మార్చి 6

పోలెండు రష్యాలకు ఒక ఒడంబడిక కుదిరింది. పోలెండు ఆర్థిక పునర్నిర్మాణానికి తోడ్పడడంకోసం రష్యా 2 కోట్ల 88 లక్షల 66 వేల డాలర్లు (బంగారు నాణేముల) అప్పు ఇవ్వడానికి ఒప్పుకుంది. పోలెండు రష్యాకు పంపవలసిన బొగ్గునుకూడా పై ఉద్దేశంతోనే రష్యా సగానికి తగ్గించింది. పోలెండు, సోవియట్ ప్రభుత్వాలు ఈ అంశాలను ఒక సంయుక్త ప్రకటనలో తెలిపాయని మాస్కో-రేడియో ప్రకటించింది.

పోలెండు ప్రధాని ఈ ఒడంబడికమీద సంతకం పెట్టాడు. ఆయన స్టాలిన్, మొలొటోవ్ ఇతర సోవియట్ నాయకులతో సంభాషణలు జరిపాడు.

పారిశ్రామిక పునర్నిర్మాణానికి శాస్త్రీయ విషయాల్లోకూడా పూర్తిసహకారం చేసుకోడానికి రెండు ప్రభుత్వాలు అంగీకరించాయి.

పోలెండు రష్యాలమధ్య రాకపోకలను సుకువుచేయడానికి రైలుమార్గాల నిర్మాణంలో కూడా మార్పులు చేయడానికి నిర్ణయించారు. యుద్ధంలో సోవియట్ వశపరుచుకున్న జర్మను రైలుదళ్ళను పోలెండుకు ఇచ్చివేస్తారు.

సోవియట్ ప్రదేశాల్లోఉన్న పోలెండు పౌరులను త్వరగా పోలెండుకు పంపుతామని సోవియట్ ప్రభుత్వం ఒప్పుకుంది.

జర్మనీవిషయంలోకూడా రెండు ప్రభుత్వాలకు అంగీకారం కుదిరింది.

పోలెండుకు అప్పుమీద తగిన ఆయుధాలను కూడా సప్లయి చేయడానికి సోవియట్ అంగీకరించింది.

ట్రూమన్ విధాన ప్రయోగం

ఇండోనీషియా మొదలయిన డచ్చి ఈస్టు ఇండీస్‌లో మార్కెట్లు సంతటినీ అమెరికా గుత్త వ్యాపార సంస్థలు స్వాధీనం చేసుకోవడం ప్రారంభించాయి. దీనితో డచ్చి సామ్రాజ్యవాద పెట్టుబడిదారులకు కంగారు పుట్టింది. ఈ మార్కెట్లను దక్కించుకోవడానికి దిగుమతి వ్యాపారంమీద నిర్బంధాలు ప్రయోగించింది డచ్చి ప్రభుత్వం.

"ఇది కూడదు"అంటూ అమెరికా ప్రభుత్వం ఈ వేళ ఒక నిరసన పత్రాన్ని పంపింది.

కొమింటాంగు సంవత్సరం వరకు నిలబడడం కష్టం

నాన్‌కింగ్, మార్చి 6

కొమింటాంగు ప్రభుత్వపు అంతర్యుద్ధ విధానం ఫలితంగా చైనాలో తీవ్రతరమైన ఆర్థిక సంక్షోభం ఏర్పడింది. ఈ సంక్షోభంలో పాటు అంతర్యుద్ధానికి ఖర్చుకూడా నానా

కాంగ్రెసు డిటెన్యూ విడుదల

రామనాడ్ జిల్లాలోని దేవరకోటలో ఆర్డినెన్సుక్రింద అరెస్టుచేయబడిన కె. ఎమ్. వల్లిత్తరసు (ఎ. ఐ. సి. సి. సభ్యులు) విడుదల చేయబడ్డారు.

సంస్థానోద్యోగుల సమ్మె తీర్మానం

ఇండూరు సంస్థానంలో సమ్మె

మార్చి 10 వాటికల్లా తమ గ్రేడ్లు పెంచకపోతే సమ్మె చేయాలని ఇండూర్ సంస్థానోద్యోగులు 6 వేలమంది నిశ్చయించుకొన్నారు. వారి కోరికలను విచారించడానికి ఉద్యోగులను వేస్తానన్న సంస్థానపు దివాన్ నిర్ణయాన్ని వారు నిరాకరించారు.

గుంటూరుజిల్లా ఈనాం రైతులసభ

మార్చి 8 న పత్తెనపల్లి తాలూకా రెంటపాళ్ళలో జరగవలసిన పై మహాసభ వాయిదాపడింది. ఎప్పుడు జరిగేది తిరిగి ప్రకటించబడుతుంది.

పార్లమెంటులో చర్చ

(మొదటిపేజీ తరువాయి)

"అప్పటినుండీ మా ప్రభుత్వమూ, ప్రభుత్వ సహాయకులూ అలాంటి ప్రమాదకరమైన విప్లవం విజృంభించకుండా చేసేందుకు భారతదేశంతో సమాధానం కుదుర్చుకోవాలని ఎడతెరపి లేకుండా శ్రమపడ్డాము.

"నెహ్రూనుగూర్చి చర్చిల్ మాటుగా అన్నాడు. పూర్వం నెహ్రూ చాలసార్లు జైలుకు వెళ్ళారు. తన పార్టీ నాయకత్వాన్ని తన ఆత్మ విశ్వాసాన్ని అనుసరించి జైలుకు పదేపదే పోతూ వచ్చినందుకు మనం విచారపడతాము. కాని ఆయన చాల సమర్థత, అనుభవం, సంస్కారంగల వ్యక్తి. ఆయనకు మిగత పార్టీలతో సహకారం చేసేందుకు తగిన అవకాశం ఇస్తే భారతదేశాన్ని శాంతి భద్రతలతో తులతూగించగలడు."

చర్చిల్ : "నేను నెహ్రూను నిందించలేదు. 10 లేక 12 ఏళ్ల జైల్లో ఉన్నాడు గనుక మనకు బద్ధ శత్రువు కావలసినంత కారణ మున్నదన్నాను."

తర్వాతకూడ నెహ్రూ ప్రవర్తనను కించపరచేట్టు రానేమీ అనలేదనికూడ చర్చిల్ అన్నాడు.

అలెగ్జాండర్ ఇంకా ఇలా కొనసాగించాడు : "మేము ఎన్నో రాయబారాలు నడిపి సన్నిహితమైత్రిని చేకూర్చుకున్న నాయకుల గూర్చి ఇలా మాట్లాడడం వినాశకరమని చర్చిల్ గ్రహించాలి" అని భారత రాజకీయ పక్షాలకు ప్రణాళిక మున్నదన్నాడు.

"భారతప్రజలు ఈ సమయంలో కలిసి వచ్చి పరస్పర సహకారంచేస్తే తప్పకుండా 14 నెలలలో రాజ్యాంగచట్టం నిర్మించడం సాధ్యమవుతుంది, ఒకవేళ అన్ని వివరాలూ ఏర్పాట్లూ 1948 జూన్‌కు ముగియకపోయినా ప్రొవిషనల్ ప్రభుత్వానికి తగిన ఏర్పాట్లు చేయగలుగుతాము."

బ్రిటిష్ సేనలు వెళ్ళిపోతాయి

ఒక సభ్యుని ప్రశ్నకు అలెగ్జాండర్ బ్రిటిష్ సేనలు జూన్‌లో ఉపసంహరించుకుంటామన్నాడు. సరిహద్దురక్షణ విషయం భారతసేనను చీల్చకుండా ఉంచడానికి భారతదేశంలో పార్టీలు రాజీపడతాయా అనేదాని మీద ఆధారపడుతుందన్నాడు.

కమ్యూనిస్టు సభ్యుడు ఫిలిప్ పిరాటిన్ మాట్లాడుతూ ఇలా అన్నాడు: "చర్చిల్ ఉపన్యాసంలో కొంత కూడ నిర్మాణాత్మకమైన సూచనలేదు. కేవలం తగాదాలు రెచ్చగొట్టే పాక్షిక రాజకీయాలదృష్టితో అతను బుద్ధిపూర్వకంగా మాట్లాడాడు.

"భారతదేశంలో ఉన్న బ్రిటిష్ సేనలను భారత ప్రభుత్వం ఉండమన్నా, ఉండమనక పోయినా సరే వెనక్కు రప్పిస్తానని బ్రిటన్ స్పష్టంగా ప్రకటించాలి. బ్రిటిష్ సేనలను ఉంచుకొనగోరే కీలుబొమ్మ ప్రభుత్వాన్ని ఇండియాలో ఏర్పరుస్తారా?"

ఈ సమయంలో మంత్రి అలెగ్జాండర్ అడ్డువచ్చి ఇలాఅన్నాడు: "అధికారాన్ని అప్పగించేటప్పుడు బ్రిటిష్ సేనలను ఇండియానుండి రప్పించివేయాలని ప్రభుత్వం కోరుతున్నది. విదేశ ప్రభుత్వాలకు బద్ధంగా బ్రిటిష్ సేనలను ఉంచడం మన సాంప్రదాయం కాదు."

తర్వాత కొందరు లేబరుసభ్యులు ప్రభుత్వ విధానాన్ని సమర్థించారు. మాజీ ఇండియా మంత్రి బట్లర్ చర్చిల్ ధోరణితోనే మైనారిటీల హక్కులు, రక్షణ అంటూ మాట్లాడి ఇలా అన్నాడు :

"కొత్త వైస్రాయి ఇండియాకు వెళ్ళి 4, 6 నెలల్లో భారతదేశంలో సంయుక్త కేంద్రప్రభుత్వం సాధ్యంకాదని గ్రహిస్తాడు. అప్పుడు వివిధ ప్రభుత్వాల నేర్పరచాలి. ఇక్కడొకటి, అక్కడొకటి, సంస్థానాలలో కొన్ని ఇలా ఎన్నోప్రభుత్వాలు ఏర్పరచాలి. వాటికి అధికారం అప్పగించే పద్ధతులుకూడ పరిస్పష్టంగా వుంటాయి. ఇలాంటిది ప్రపంచంలో ఎక్కడా జరిగివుండలేదు".

తరువాత ప్రధాని అట్లీ చర్చకు జవాబిచ్చాడు. (అట్లీ ఉపన్యాసం రేపు ప్రచురిస్తాము) ఓటుకు పెట్టగా కన్సర్వేటివ్ సవరణ 337—185 ఓట్లతో ఓడిపోయింది. ప్రభుత్వ తీర్మానం నెగ్గింది.

పంజాబులో విషమస్థితి

అమృతసర్ వీధులలో అగ్నిజ్వాలలు

సంయుక్త శాంతి ప్రయత్నం

అమృతసర్, మార్చి 7

ఈరోజురాత్రి అమృతసర్‌లో ఘోరంగా మతకలహం ప్రజ్వరిల్లింది. తెల్లవారిదాకా పట్టణంలో అగ్నిజ్వాలలు చెలరేగినవి. ఉదయంకూడా ఇళ్ళు తగులబడిపోతున్నవి. నాలుగు ప్రధాన వీధులు బుగ్గయిపోయాయి.

24 గంటలూ కర్ఫ్యూను అమలు జరిపారు. ఎంతమంది చనిపోయారో ఎంతమందికి దెబ్బలు తగిలాయో తెలియడంలేదు.

బ్రిటిష్‌సేన రెండు దళాలు అమృతసర్ ప్రవేశించాయి. జిల్లా మాజిస్ట్రేటు సభలను, ఊరేగింపులను నిషేధించాడు. హాల్‌బజార్ మొదలైన బజారులు నేలకూలిపోయాయి. చాలచోట్ల దోపిడులు జరిగాయి. అయిదోతేదీనే ఇక్కడ కలహాలు పెచ్చుపెరిగాయి.

లాహోరులో పోలీసుకాల్పులు

లాహోరు, మార్చి 7

లాహోరు పట్టణంలో మూడవరోజు మతకలహాలలో 11 గురు చనిపోయారు. 38 గ్గురు గాయపడ్డారు. ఈచావులూ, గాయాలూ ఎక్కువభాగం పోలీసుకాల్పుల మూలంగానే జరిగాయి.

తెల్లవారేసరికి అనేకచోట్ల కొట్లాటలు ఆరంభమయాయి. పోలీసులు కాల్పులు సాగించారు. మధ్యాహ్నం కొంతచల్లబడింది. కాని కొంత చీకటిలోనే ఇరుమతాల వివాదాలు పట్టణంలో ప్రతిధ్వనించాయి. పోలీసులు కాల్పులు సాగించారు.

ఈ రోజు కిషారిబజారు చాల అల్లరులకు గురయింది. కోటలో అంగళ్ళకు నిప్పంటించడం జరిగింది. 16 షాపులు భస్మీపటలమయ్యాయి. కొన్ని లక్షల రూపాయిలు నష్టమయిందని అంచనా వేస్తున్నారు.

మతసామరస్య ప్రయత్నాలు

సాయంత్రం వివిదమతాలకు చెందిన నాయకులుకలిసి ఒక శాంతిసంఘాన్ని స్థాపించారు. ఇందులో అన్ని మతాలకు చెందిన ప్రధాన నాయకులు చేరారు. ఈ దారుణ సంఘటనలను ఖండిస్తూ శాంతిసంఘం ఒక విజ్ఞప్తిని ప్రకటించి అందరినీ సామరస్యంతో మెలగవలెనని కోరింది.

జలంధర్, సైల్కోట, రావల్పిండి మొదలైనచోట్లకూడ కొట్లాటలు ఆరంభమైనట్లు వార్తలు వస్తున్నవి.

పట్టణ జీవితమంతా స్తంభించిపోయింది. 24 గంటల కర్ఫ్యూ ఉత్తర్వు విస్తృతిమంది అమలు జరిపారు.

కృష్ణాగల్లీలో ఒకమతంవారుదూరి ఇంకొకమతంవారిపై దాడి చేశారు. పోలీసులు కాల్చారు.

పట్టణంలో బ్రిటిష్ సేనలు గస్తీ తిరుగుతున్నవి.

రాజీకి లీగు సంసిద్ధత

ఫిరోజ్‌ఖాన్నూన్ గవర్నరును కలుసుకున్నాడు. శాంతిరక్షణకు ప్రయత్నిస్తామన్నాడు. మైనారిటీలతో రాజీ పడడానికి తాము సిద్ధంగా వున్నామని నూన్ వెల్లడించాడు.

ముల్తాన్‌లో తగాదాలు ప్రారంభమయ్యాయి. అయిదోతేదీ చాలమంది చనిపోయారు. చాలమంది గాయపడ్డారు. వివరాలు తెలియలేదు.

అన్నిపార్టీలతో ప్రభుత్వం ఏర్పడాలి

లాహోరులో భారత క్రైస్తవసంఘం, ఆంగ్లో ఇండియన్ సంఘంకలిసి ఒకతీర్మానం చేశాయి. పంజాబులో అన్నిపార్టీల ప్రతినిధులతో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడాలని, క్రైస్తవులు ఈ కొట్లాటలలో పాల్గొనరాదని ఆ తీర్మానంలో ఉంది.

బీహార్‌లో గాంధీజీ

పాట్నా, మార్చి 6

గాంధీజీ పాట్నా చేరినాక నిన్న ను బీహారు మంత్రివర్గంతో సంప్రదించారు. మతకలహాలలో నష్టపడినవారిని తిరిగి కుదుటపరచేటందుకై అతిత్వరితంగా పనిచేయాలని వారిని కోరారట.

నేటిపుదయం తాత్కాలిక ప్రభుత్వంలో ఆహారశాఖామంత్రి డాక్టర్ రాజేంద్రప్రసాద్ గాంధీజీని కలుసుకొని ఒకగంటసేపు సంభాషించారు.

మధ్యాహ్నం బీహార్‌రాష్ట్ర ముస్లింలీగ్ అధ్యక్షులు జాఫర్ఇమాం ఎమ్. ఎల్. ఏ., మరొక ముస్లింలీగ్ నాయకుడు మజర్ ఇమామ్ ఎమ్. ఎల్. ఏ. గార్లు గాంధీజీని కలుసుకొని బీహార్ మతకలహాల ఫోటోలను చూపించారు. ఆ చిత్రాలు గాంధీజీ మనస్సును చాల కలవర పెట్టినాయి.

గాంధీజీ బీహారులో తలపెట్టిన పనికి పూర్తిగా సహాయ పడతామనీ, బీహార్ కలహాలలో చాలామంది కాంగ్రెసువాదులు ఎంతో కష్టపడి పనిచేశారనీ, వారందరిపైనా తమకు విశ్వాసం వుందని వారు ఆయనతో చెప్పారు.

"ముస్లింలతో సోదరుల్లాగా వ్యవహరించండి"

సాయంకాలం ప్రార్థనానంతరం గాంధీజీ హోలీ సందేశాన్నిస్తూ ఈ విధంగాచెప్పారు:

"ముస్లిములంటేభయం పోగొట్టండి. వారిని మీ సోదరుల్లాగ, మీకుటుంబంలో వాళ్ళలాగా చూడండి. వారి ప్రేమను, అభిమానాన్ని పొందడానికి ప్రయత్నించండి. హోలీ పుణ్యదినంనాడు హిందువులు ఈ సత్కార్యం ప్రారంభించాలి."

మాలవ్యాజీ స్మారకనిధి

న్యూఢిల్లీ, మార్చి 6

మాలవ్యాజీ స్మారకనిధికి విరివిగా విరాళాలివ్వవలసిందని కోరుతూ పండిత నెహ్రూ మొదలైన ప్రముఖులొక విజ్ఞప్తిని ప్రకటించారు. హిందూ విశ్వవిద్యాలయ కోశాధికారి పేర విరాళాలు పంపాలని వారు కోరుతున్నారు.

అఖిల ఆశియా యువప్రతినిధుల సభ

మార్చి 26 న ఢిల్లీలో జరుగుతుంది

బొంబాయి, మార్చి 6

నేడు భారతదేశ పర్యటనం చేస్తున్న ప్రపంచ యువజన ప్రతినిధి వర్గానికి ప్రపంచ యువజన ఫెడరేషన్‌వారు ఆశియా యువజన సంస్థల ప్రతినిధుల సమావేశం జరపడానికై అధికారం ఇచ్చారు. ఈ సభ మార్చి 26 న జరపడానికి నిశ్చయించి, ప్రపంచ యువజన ప్రతినిధి వర్గం ఆశియాదేశాలన్నింటికీ తమతమ ప్రతినిధులను పంపమని విజ్ఞప్తి చేశారు.

బెజవాడకు 19 న వస్తారు

పై ప్రతినిధివర్గం చినవోగిరాలలో జరగబోయే కృష్ణాజిల్లా యువజన మహాసభలో పాల్గొనేటందుకై మార్చి 19 వ తేదీన ఉదయం బెజవాడలో దిగుతారు.

సీమ కమీషన్ తీర్పు త్వరలో ప్రకటిస్తారట

న్యూఢిల్లీ, మార్చి 6

కేంద్రప్రభుత్వపు జీతాల కమీషన్ తీర్పు సాధ్యమైనంత త్వరలో ప్రచురిస్తామని కేంద్రప్రభుత్వం నేడు ప్రకటన చేసింది.

Edited, Printed & Published by Katragadda Rajagopala rao at the Prajasakti Press, Moghalrajapuram, Bezwada.

END OF ISSUE